తిప్పలు....తిప్పలు....తిప్పలు. ఎటు చూసినా తిప్పలు.

గోదావరి పొడుగునా తిప్పలు—ఇసుక తిప్పలు, గోదావరికి వరదలొస్తే చాలు ఇసుక మేటలు పేరుకు పోతాయి.

ఏయేటా ఈ మేటలు ఇంతింతవి అంతంతై పర్వతాల్లా ఎదిగి పోతాయి.

అందుకే ఎగువ గోదావరి చూడ్డానికి దిగుడు బావిలా వుంటుంది.

నిర్మాణాలకి ప్రశస్తమైన గండ్రు ఇసుక దొరికే తిప్పలు గట్టు పొడుగునా కోకొల్లలు.

ఈ తిప్పలు తవ్వి ఇసుక ఎగుమతి చేయడం ఏటి పట్టున సాగే వ్యాపారాల్లో కెల్లా గొప్పది. కాంట్రాక్టర్లు పోటీపడే పనుల్లో కెల్లా పెద్దది.

అలాంటి వ్యాపారం చేస్తున్న ఓ కంట్రాక్టరు ఇసుక తవ్వకం పని బాపతు అజమాయిషీని తన బావమరిదికి అప్పగించాడు—ఆచ్చోసిన ఆంబోతులా తిరుగుతున్న జులాయి వెధవని దార్లోకి తీసుకురావడం కోసం.

దాంతో తన బావగారి నుద్ధరించడానికి ఉప్పరి బంటా (ముఠా)లని వేయి కళ్ళతో అజమాయిషీ చేయడాని కుపక్రమించాడు కంట్రాక్టరు బావమరిది గట్టువార నీడలో కూర్చుని.

పక్కనే బంటా (ముఠా) మేస్త్రి వెండి పూల కొలత కర్రను చంకలో పెట్టుకొని గోతికాడ నక్కలా కూర్చున్నాడు. నుంచున్న వళంగా కొలతలను కొలిపించుకుని బట్వాడా తీసుకోడానికి.

ఆడ, మగ వావి వరస లేకుండా బంటా జనాభా కిటకిట లాడుతూ కుప్పంతా కమ్మేసి ఇసుకను కసకసా తవ్వేస్తూ లారీకి చక చక ఎగుమతి చేస్తోంది.



# తిప్పలు

బి.వి.ఎస్.రామారావు



"మనిషన్నాక కాస్త కళాపోషణ ఉండాలి" అన్న డైలాగు గుర్తుకొచ్చింది కంట్రాక్టరు బావమరిదికి. ఆ డైలాగే పైకనేశాడు యథాలాపంగా. బంటా బావతు ఆడ జనాభా లోని ఒక పడుచు పిల్లకేసి దృష్టిసారిస్తూ.

"పిత్తం!" అన్నాడు బంటా షేత్రి వినయంగా విషయం అర్థంకాకపోయినా.

తట్టను లారీలో దిమ్మరించి. ఖాళీ తట్టను నేలకేసి కొట్టి దులిపి. వెదురు దండేలకు కట్టిన గుడ్డ ఉయ్యాలల బావతు తడవంను వడుపుగా లాగి ఊగుతున్న ఉయ్యాలలోని పసిపిల్లను పలకరిస్తూ. కిలకిలమంటూ బంటా కొలెం చేరింది ఆ పడుచు పిల్ల.

తుమ్మమొద్దులాంటి ఓ గోచీరాయుడు పళ్ళికిలిస్తూ తట్టలాక్కొని పారకొట్టి పూటుగా నింపేసి ఆ పడుచుపిల్ల నెత్తి కెక్కించాడు పరాచకాలాడుతూ.

'ఆ దున్నపోతుకా ఈ పిల్ల జోడీ!' కోపం ముంచుకొచ్చింది కం॥బా॥కి.

# ఎల్లయ్ మామా

వేసవి శెలవులకి నల్గొండ వెళ్ళింది శారద. వాళ్ళ మామయ్య అక్కడ లేబర్ ఇన్స్పెక్టరు. వాళ్ళది చాలా విశాలమైన ఇల్లు. అంతకన్నా విశాలమైన వాకిలి. కొంచెం ఊరికి పెడగా వున్న ఇల్లు.

ఓ రోజు మధ్యాహ్నం వరండాలో ఈజీ చైర్లో కూర్చుని సీరియల్ చదువుతోంది శారద. మధ్య గదిలో కూలర్ దగ్గిర పడుకుని మామయ్య పిల్లలు నిద్రపోతున్నారు. పెరట్లో ఎక్కడో మామయ్య భార్య దుర్గాదేవి బట్టలారేస్తోంది.

ఇంతలో గేటు తీసుకుని పల్లెటూరు తరహాగా ఉన్న ఒక మనిషి "ఎల్లయ్యగారు ఉన్నారామ్మా?" అంటూ లోపలికొచ్చాడు.

"ఎల్లయ్య లేడు. పుల్లయ్య లేడు పో అవతలికి. ఇందాకటి నుంచి చూస్తున్నాను. మీ అందరికీ హాస్యాలుగా ఉన్నట్లుందే" కసిరింది శారద. అసలే ఎండవేడి అందులో సీరియల్ వేడి తోడు

"ఆసికాలేంది దొరసానో, ఎల్లయ్‌గారిల్లు



కాదా ఏంటిది?" అని వాడు గతుక్కుమని ఏదో గొణుక్కుంటూ జారుకున్నాడు.

ఇంతలో లోపలినుంచి దుర్గాదేవి బయటికొస్తూ "ఎవరి మీదే అరుస్తున్నావు?" అంది.

"ఎవరో ఎల్లయ్య కావాలట అత్తయ్యా! ఇందాకటి నుంచి నలుగురు వచ్చారు. చస్తున్నాను వీళ్ళకి చెప్పలేక. ఎవరీ ఎల్లయ్య?" అంది శారద.

"ఎల్లయ్ అంటే మీ మామయ్యేనే పిచ్చిదానా! ఎల్లయ్ అంటే ఎల్లయ్య కాదు. ఇంగ్లీషులో ఎల్.ఐ. అంటే లేబర్ ఇన్స్పెక్టర్ అన్నమాట! మీ చదువుకున్న పిల్లలకి ఓహ్! మీ గోలే మీది తప్ప కాస్త ఆలోచనా పాలోచనా వుండదు కదా!" అని నవ్వుకుంటూ లోపలికెళ్ళిపోయింది దుర్గాదేవి.

'హారి! ఎల్లయ్ మామా!' అంటూ నిలబడిపోయింది శారద సీరియల్ మర్చిపోయి.

—విశ్వనాథ పావనిశాస్త్రి

"కాకివందుకి దొండముక్క" అని మండిపడ్డాడు.

కం॥బా॥కి కోపమొచ్చినా, శాపమొచ్చినా మెదడు మొద్దుబారిపోయి మనసు అదోలా ఐపోతూ ఎటెటో పోతుంది. మరుక్షణం ఆ దున్నపోతులోకి పరకాయ ప్రవేశం చేసింది ఆ మనసు.

ఇసుక చాకుతో కోసిన హల్వాలా తెగిపోతోంది. రెండు పార్లకే తట్ట నిండిపోయింది. ఆ పడుచు పిల్లొచ్చి తన ఎదురుగా నిలబడింది. బరువు తట్టను ఆకాశం మీదకెత్తి విల్లులా వంగాడు అతను. దాన్నందుకోడానిక్కి తనూ విల్లులా వంగిందా పిల్ల. ఛాతీ ఛాతీ రాసుకున్నాయి. వళ్ళంతా జలదరించింది. రివ్వున తిరిగి నెమలిలా నృత్యంచేస్తూ ఉయ్యాలలలోని చంటిపిల్లల బుగ్గలు మీటుతూ లారీకేసి నడిచిందా పిల్ల. ఆ మీటలన్నీ తనమీదే పని చేసినట్లు విలువునా గిలిగింతలు చెలరేగాయి కం॥బా॥ మనసుకి. ముసిముసి నవ్వులతో మెలికలు తిరిగిపోయాడు.

కం॥బా॥గారు మంచి హుషారుగా ఉన్నారన్న సంగతి గ్రహించాడు బంటా మేస్త్రి. ఛాన్సు చూసుకొని మొదలెట్టాడు. "ఈ వారం బట్వాడలో రెండొందలు ఒద్దియ్యండి బాబుగారు. రేపు పున్నమి గందా. ఓ యేట పోతును కొనాలి. సత్తెమ్మతల్లికి పూసేసి. మీ పేరు సెప్పుకొని నైవేద్దెం పెట్టి పెసాదాలు తింటాం."

"అలాగ్గానీ" అన్నాడు కం॥బా॥ వేట ఉదృతంలో పడి.

"రేపు ఆదివారం కదా. పొద్దుగాలే సంత సేసుకుంటాం. యీయాల సందేలకాడే కొలాలు కొలిసి బట్వాడా సేసేయండి బాబుగారు."

"అలాగ్గానీ" అందామనుకొన్నాడు కం॥బా॥. కానీ వారం పనీ కొలిచి శని వారం రాత్రికే బంటాకి బట్వాలిస్తే రాత్రికి రాత్రి టోకరాకొట్టి బకానాలు ఎగవేసి ఉడాయిస్తారన్న సంగతి చటుక్కున గుర్తొచ్చింది. అందుకే అలాగ్గానీ అనబోయి నాలిక్కరుచుకొన్నాడు.

గతంలో యిలాగే మరో పిల్ల వేటలో పడి బంటాలకి శనివారం సాయంత్రమే బట్వాడా చేసి. ఆ పిల్లకోసం గుడిసెల కేసి తెల్లవార్లూ చూస్తూ కూర్చున్నాడు. గుడిసెల్లో దీపాలు వెలుగుతూనే ఉన్నాయి. కాని ఎవ్వరూ బైటకు రాలేదు. తెల్లారాక చూస్తే ఖాళీ గుడిసెల్లో రెపరెపలాడుతున్న గుడ్డి దీపాలు తన్ను వెక్కిరించాయి. చూస్తుండగా తన్నలా బుట్టలో వేసి ఎలా పరారైనారన్న విషయం ఇప్పటికీ తన కాళ్ళర్థంగానే ఉంది. ఈసారలాంటి పప్పులుడకవులే అనుకొన్నాడు.

తిప్పమీద లారీ నిండింది. కూచున్న తుండు గుడ్డను దులిపి డ్రైవరు బోనట్ ఎత్తాడు.

గోదాట్లో నీళ్ళు ముంచి నిండు కడవను చంకనేసుకొని వయ్యారంగా వస్తోందా పిల్ల—కేలండర్లో బొమ్మలా.

కడవ నందుకొన్నాడు డ్రైవరు.

అది చూసి మండిపడింది కం॥బా॥ మనసు. పడుచుపిల్లలతో పనిచేయించుకోడం లారీ డ్రైవర్లకి జన్మహక్కైపోయింది. ఏకంగా లారీ ఎక్కించి సరసాలాడతారు. రోడ్డు రోలర్ డ్రైవర్లు నయం. అరడజను మందిని ఏరుకొని రోలరెక్కించి సేస్తారు. చక్రాల కంటుకున్న మట్టిని గోకడానికని. ఇంజన్లో బొగ్గును నింపడానికని.

కం॥బా॥ మనసు విసిగిపోయి మరుక్షణం లారీ డ్రైవర్లలో దూరిపోయింది.

పడుచుపిల్ల హాయిగా నవ్వుతూ, గెంతులేస్తూ అడ్డువచ్చిన ఉప్పరి పిల్లాళ్ళ తలలు తబలా వాయిస్తూ హుషారుగా తన దగ్గర కొచ్చింది నిండుకడవతో. తీవిగా రేడియేటర్ మూత తీసాడు రేడియేటర్లో బుడగ లొచ్చేస్తున్నాయి ముఖం మీద ముఖం పెట్టి రేడియేటర్లో నీళ్ళోసిందా పడుచు. ఆవిరి సెగలు క్షణంలో వసిమీద సెగల్లా మారిపోయాయి. ఓరగా తనకేసి చూసి కవ్వించిందా పడుచు. దానికి సాయం ఆమె ముంగురులు తన చెంపమీద కెగిరి గిలిగింతలెట్టేసాయి. అమాంతం కైపెక్కి కొంగు లాగి ఇద్దరి ముఖాలని చటుక్కున కప్పేసాడు.

"అదేటి బాబు నా తుండుగుడ్డ లాగేసి అలా కప్పేసుకొన్నావు. ఏదెక్కి పోనాది కామోసు. ఇలా నీడలోకి రండి బాబు. గొడుగు తెచ్చుకోపోయారా" అంటూ గుడ్డ లాగేసుకొన్నాడు బం॥మే॥.

తెల్లబోయాడు కం॥బా॥

"సందాళే కొలాలు కొలేసి బట్వాడా సేసేద్దురుగాని. సుకాంగాడ కాసేపు తొంగుని రండిబాబు. పరమట గాలికి ఏదెక్కువ"

'ఆ పప్పులుడకవులే.' అని మరోకసారి అనుకొని తిరిగి బంటాని సీరియస్‌గా కళ్ళతో అజమాయిషీ చేయసాగాడు మనసుని అదుపులో ఉంచడానికి ప్రయత్నిస్తూ.

పని జోరుగా సాగుతోంది. వారం రోజులుగా పట్టిన కొలాలను కొలిపించుకోడానికి గోతులను హడావిడిగా సమమట్టం చేస్తున్నారు బంటా కూలీలు.

కొలాల నానుకొని తిప్పవారే వాళ్ళ గుడిసెలున్నాయి. జోడాకి ఆరు వెదురు గడలు. నలభై తాటాకుల చొప్పున వాళ్ళ మకాం ఇట్టే యించక్కా కుదిరిపోతుంది. వలయాకారంలో గెడలు పాతి వాటిని గోపురంలా పైన ముడేసి చుట్టూ ఆకులు నేస్తారు. బారెడు ఎత్తు గుడిసెకి జానెడే గుమ్మం. దూరి లోపల కెళ్ళాలి. అవి చూసాక ఒక సందేహం కలిగింది కం॥బా॥కి.

"ఆ గుడిసెల్లో గాలి ఎలా వెడుతుందోయ్ మేస్త్రీ? ఉక్కపోరూ మనుషులు?"

"గుడిసెలో తొంగుని తలకాడ పుల్లెట్టి ఓ ఆకుని ఒత్తిగిస్తే సాలు జోరుగాలి ముకాన్ని కొడుతుంది బాబు. కాసేపటికి ఒళ్ళంతా సల్లబడి ఐసై పోద్దండి."

"మీది గొప్ప అదృష్టమోయ్ ఒకప్పుడు రాముడూ సీతా పెళ్ళయిన పధ్నాలుగేళ్ళు ఏ బాదరాబందీ లేకుండా విచ్చల విడిగా హనీమూన్ గడిపారు. ఆ వనే మీరు జీవితాంతం చేయగలుగుతున్నారు"

"పోండి బాబు. మాయొట్టి అనాదిపల్లపు అడవి బతుకులు. రాములోరికి మాకు సావత్తెమా?"

"కాకుంటే మీరావంశానోళ్ళే. అంశానోళ్ళే పుట్టుంటారు." అన్నాడు కం॥బా॥ గుంపులో పిల్లని వెయ్యికళ్ళెట్టి వెతుకుతూ.

వంశం గురించి అడిగితే చాలు. వెయ్యి తరాల చరిత్రను చెప్పేస్తాడీ బం॥ మే॥. ఆ మాటకొస్తే ఏ మేస్త్రీ నడిగినా ఆచరిత్రే చెపుతాడు. అసలా చరిత్ర తెలిసిన వాడే బంటా మేస్త్రీ ఔతాడు.

"నిజం బాబు. మాదీ రాములోరిదీ ఒకే వొంసెమండి. ఆ మాటకొత్తే రాములోరిదే మా వొంసెవండి. మమ్మల్ని ఉప్పరోళ్ళంటారు గాని మాది సగర వొంసెం అండి. అంటే రాజవొంసెం అన్నమాట. సగరుడుగోరు ఓ గొప్ప సెక్రవర్తండి"

కం॥బా॥ మనసు మనసులో లేదు ఐసురూము లాంటి ఉప్పరి గుడిసెకేసి పోయి ఏదో తిప్పలు పడుతోంది.

"సగరుడు గోరు మారాజన్నానండి. ఆరికి సాయానా యిద్దరు పెళ్ళాలండి" పురాణం విప్పాడు బం॥మే॥. మధ్యలో ఆపితే వంశప్రతిష్ఠకు గౌరవభంగం వస్తుందని చెప్పుకుపోతున్నాడు.

"అయి! యిద్దరు పెళ్ళాలన్నానండి. ఆరిలో ఒకరికి సివుడు కటాచ్చించి అరవై వేల కొడుకులు పుట్టించేసాడండి."

కం॥బా॥ మనసు యీ లోకంలో ఉంటేగా! సెంటురాసిన ఇద్దరు సిల్కు చొక్కా తెల్లపై జమా వేసుకొని గుడిసె చుట్టూ తారట్లాడుతోంది.

## చిటుకులు

### చెరగని గీత

కులరహిత సమాజ స్థాపనకై
కొత్త సంఘం స్థాపించా
మంచిదిలే ఎందుకయినా అని
మనవాళ్ళ వరకే చేర్పించా

—భండారు పర్వతాలరావు

"మరి యింకో పెళ్ళాం ఉండాలి కదండి. దానికి సింగలుగా ఒదే కొడుకు పుట్టాడండి. అయితే నేం బాబుగారూ అరవై ఏలనాయాళ్ళు సెయ్యనన్ని పాపాలు యీడొక్కడే సేసేసేవాడు. దాంతో సగర సెక్రవర్తికి మా సెడ్డ పేరొచ్చేసిందండి."

బోర్లించిన గరాటాలా ఉందా చిన్న గుడిసె ... అంతా చేసి లోపల ఎటు జూసినా రెండు బారల లోపుంటుంది. తాటాకు వాసి అంత ద్వారంలో సిల్కుచొక్కా. పైజమా పీలైనంత నలక్కుండా చూసుకుని పటపగలే లోపలికి దూరబోతున్నాడు కం॥బా॥ తన పగటి కలలో.

"ఇంటున్నారా బాబు" అనరిచాడు బం॥మే॥

కన్నంలో దూరుతున్న దొంగని పోలీసు తట్టినట్టయిందా అరుపు. "ఛీ. నోర్మూయ్" అన్నాడు కం. బా.

బం. మే. చిన్నబుచ్చుకొన్నాడు. సగర చక్రవర్తికి చెడ్డ పేరొచ్చేదాకా చెప్పి ఊరుకోడం మహాదారుణం అనుకొన్నాడు. అందుకని బలవంతాన చెప్పుకు పోతున్నాడు. "ఆ సెడ్డపేరు తుడిసెయ్యడం కోసం అశ్వమేధ యాగం సేసాడండి. పూస్సేసి గుర్రానొగ్గేత్తారు సూడండి అదన్న మాటండి. అశ్మమంటే గుర్రమండి."

అక్కడ సగర చక్రవర్తి అశ్వమేధ యాగం మొదలెట్టే లోగా ఎలాగో కష్టపడి గుడిసెలోకి దూరుతూవుంది కం. బా. మనసు.

"గుర్రం సేత దౌడు తీయించి దానెనకాలే కొడుకుల్ని లగెత్తి దాన్నట్టుకురామన్నాడండి సగర సెక్రవత్తి. పూస్సేసిన గుర్రం కదండి. అంత సులాగ్గా దొరుకుద్దా మరి! లగెత్తి. లగెత్తి సక్కగా సముద్రం కాడకెళ్ళి మాయమైపోనాదండి. ఓరి దీనమ్మ యిదేదో మాయ గుర్రంలా ఉందిరోయ్ మనూరెళ్ళి మనయ్యకు సెప్పొద్దారి అని తిరిగి దౌడు తీసారండి రాసకుమారులు" సస్పెన్స్ థ్రిల్లర్‌లాగా సాగిపోతూంది కథ

పట్టపగలే రంగుల కలల్లో షికారుగా గుడిసెలోకి వెళ్ళిపోయాడు కం. బా.

తాటాకుల గుండా వడపోసిన సూర్య కాంతి గుడిసెలో వెన్నెల కురిపిస్తోంది. మెత్తని మట్టిమీద నున్నగా అలికిన నేల పట్టు పరుపులా ఉంది. కొత్త తాటాకులూ పచ్చి వెదుళ్ళ వాసనలు మనసుకు మత్తెక్కిస్తున్నాయి. అదిగో గుటకేసాడు.

నిద్రలోలా వినీ వినపడకుండా సాగిపోతోంది బంటా మేస్త్రి వంశ చరిత్ర.

"అద్దవండి గుర్రాన్నొగ్గేసి సేతులూపుకుంటూ కనబడ్డ కొడుకుల్ని సూసి. 'సీ! యదవనాయాళ్ళారా! యీ వంసెంలో సెడబుట్టారు గుర్రానట్టుకొత్తేనే మీకు దానా పడేత్తాను. పోండి.' అని పొలిమేర దాకా తన్ని తరిమేసాడండి సెక్రవర్తి. ఇంటున్నారా?" అడిగాడు బం. మే.

తన్మయత్వంలో ఉన్న కం. బా. ను చూసి కథలో తన్మయత్వం చెందేసాడని అపోహపడి చెప్పుకుపోసాగాడు మిగతాది.

"సముద్రం కాడ మాయమైన గుర్రం యేడ పోతుంది సెప్మా? అని బుర్రెట్టి ఆలోచించి.'పాతాలానికే పోయుండాల హేస్! ఈ గెడ్డంతా తవ్వేద్దారి. పనిముట్లట్టుకు రండోస్'అన్నారండి మా అరవై యేల కుల పెద్దలు. అంతే! క్షణంలో పార గునపాలు అట్టుకొచ్చి కొలాలెట్టేసారండి పాతాలానికి దారెయ్యటానికి. ఇప్పుడా పనిముట్లేడవండి అన్నీ నెల తక్కువ సరుకులే. ఆ పెట్టిన కొలాల్ని లోతు సేసుకొంటూ పోనారండి."

మేస్త్రి కథలో వాళ్ళలా లోతుచేసుకొంటూ పోతున్న సమయంలో కం.బా. మనసు గుడిసెంతా కలయజూసింది.

గుడిసంతా కనుల పండుగగా ఉంది. కలగా పులగంగా వున్న పికాసో చిత్రాన్ని చూసినట్టు ప్రతీ అంశాన్ని వెతుక్కుని చూడసాగాడు. సూదంటు రాయిని బలాదూరు చేస్తున్న పెద్ద కళ్ళు కనపడ్డాయి చిలిపిగా ఒక మూల. వాటి మధ్య కొంత దిగువగా ఇత్తడి ముక్కుపుడక సింగారాన్ని చేర్చేలా తీర్చి దిద్దిన ముక్కు సిగ్గుతో షోకా రెగరేస్తూ కనపడింది. దానికి మరికొంత క్రింద ముత్యాల తళుకులను మూసి మూయకుండా ఊరిస్తూ మత్తెక్కిస్తున్న పెదవులు ఉన్నాయి. గిర్రున తిరిగి మరో వైపు చూసాడు. వంకీలకు, మట్టెలకు అందాన్ని

## శ్రావణ వేళ

శ్రావణ వేళా శుభోదయం
శ్రీసతి హేలా దరహాసం

దిశాంగన నుదుట సింధూరం
విరిసెను ముంగిట సంధ్యారాగం
వసుధకు పులకల బంగారం
ఇంటింట వెలసెను సింగారం.

శారదవీణా కలకూజితములు
వినివిని పొంగెను
సెలయేళ్ళు నయలు
వరలక్ష్మి ముఖ
చంద్రోదయమును
కనికని మురిసెను కలువ
భామలు

—కామిసెట్టి శ్రీనివాసులు

చ్చిన చక్కని పాదాలు కనపడ్డాయి. దృష్టిని మరికాస్త అటు మళ్ళించాడు. చీరకట్టుకు శృంగారాన్నిచ్చిన వంపులు తిరిగిన భాగం పిక్క నుండి నడుం దాకా కనబడింది. తిరిగి ఓ చివరికి పోనిచ్చాడు చూపుని. పర్వతాన్ని కప్పిన జలపాతపు జిగితో ఉన్న వత్తైన కేసరాలు. చెదిరిన ధారలులా ఉన్న ముంగురులు కనపడ్డాయి. దృష్టిని మరో వైపుకు తిప్పించాడు. కంచుపోతలా మెరుస్తున్న బోసి కాళ్ళు కనపడ్డాయి. ఎత్తుగా ఏదో కదలడం చూసి అటుకేసి చూసాడు. పమిటను పొంగించిన ఛాతీ కనబడింది. దానితో పాటే ఇత్తడి నాగుతాడు సాగుతోంది. దానికి బంగారు ఛాయలిచ్చిన పాలరాయి లాంటి నున్నని కంఠం కనబడింది. ఇవన్నీ ఇరుకు చోటులో తన చుట్టూ ఉన్నాయి. వీటిని విడివిడిగాను జమిలిగాను చూసాడు. వీటి మధ్య ఇమడ దానికి ప్రయత్నిస్తున్నాడు కం. బా.

సగర పుత్రుల తపశ్శకంలా అతని ప్రయత్నం జయప్రదంగా సాగుతోంది.

"మడిస్సికో గజం సొప్పున అరవై యేల విలువు తవ్వేసి పాతాలానికి సొరంగ మెట్టే సారండి మా వోళ్ళు. అంటే ఆ కాలంనుండీ ఉంది మా వొంసెంలో ఉప్పరి విద్దె. ఆ విద్దే మాకియాల కూడెడు తోందను కోండి. పద్ద కట్టం ఉత్తినే పోద్దాండి! గుర్రం దొరికేసినాదండి. కాని దాన్ని కట్టేసి పక్కనే ఓ సన్నాసి కళ్ళు మూసుకుని తపస్సేత్తున్నాడండి. 'ఈడే గుర్రాన్ని కట్టేసాడు. ఈణ్ణి సంపేసి గుర్రానట్టుకు పోదారి' అని ఆడిమీగ సెయ్యేసుకున్నారండి యోళ్ళంతమందీనూ. ఆడు అగ్గిబుగ్గై కళ్ళు తెరిసాడండి. సెణంలో మావోళ్ళందరూ బూడిదై పోనారండి. అంటే మా వొంసెంలో అరవై యేల మంది పడుసు పిల్లలు సెణంలో ముండమోసారన్న మాటండి" కథనక్కడాపాడు బం. మే. కం. బా. సానుభూతి ఎలాగుందో కనిబెట్ట టానికి.

రంగుల కలలో కొచ్చిన పడుచు పిల్లి బాపతు మనసు. శరీరం కాస్త ఒరిగాయి. దాంతో తనూ ఆమె ప్రక్కనే చోటు చేసుకొన్నాడు. చిన్న పుడక తీసి తాటాకును ఓ తిగించింది. చల్లని గాలి రివ్వున వీచింది మనసుకు వెర్రెక్కింది. ఆమెను తన చేతుల్లోకి తీసుకొన్నాడు. ఆమె తనలో యిమిడి పోయింది.

అక్కడ వాళ్ళు మూకుమ్మడిగా ముండ మోస్తుంటే చిరకాల వాంఛ తీరినట్టు కం బా. ముఖం పెట్టే సరికి చిన్నబుచ్చుకొన్నాడు మేస్త్రి. పౌరుషం వచ్చింది.

"అరవై యేల గామాల రాజ్యముండి అప్పుడు మాది. ఇప్పుడూ యీ యేటి పట్టున అరవై గామాలు మావేనండి. మా గుడిసెల పొలిమేరల్లో మాకాయ కట్టాల మీద కాబందులు వేదలు. మిద్దెలు కట్టుసుకుంటే అవి బెమ్మాండమైన ఊళ్ళయి పోనాయి. ఇప్పుడాటికి మా గుడిసెలే పొలిమేర్లయి పోనాయి" అని యిదయిపోయాడు

చెదరిన బొట్టు, రేగినజుట్టుని సవరించుకొంటూ. తన ఛాతీ మీద వాలింది కం. బా కలలో పడుచుపిల్ల. విరిగినగాజులను బట్టల నుండి దులుపుతూ ఆ పిల్ల చెపుతున్న కథలను శ్రద్ధగా వింటున్నాడు కం బా.

"మేము సెక్రవత్తులం కదండీ, అందుకే అట్టిటుగు వరగాల లిట్టులో లేము. కాబట్టే మాక్కీ కట్టాలు. అనాడు బగీరదుడు గోరు మా వొంసాన్న పుట్టి గంగమ్మ తల్లిని తెచ్చాడు కినుక మాకు షట్టగతులొచ్చాయండి."

కలలో పిల్ల చెబుతున్న కబుర్లు చెవులో గూడుకట్టి మేస్త్రి చెబుతున్న కథ కలగాపులగంగా వింటున్న కం. బా. కి భగీరథుడంటే ఎవరు చెప్మా అన్న సందేహం వచ్చింది. ఆ! వాడే. తెల్లారకండా కోడై కూసి తనలా గుడిసెలోకి చొరబడ్డాడు — వాడే — అనుకొన్నాడు. తరువాత శాపం సంగతి గుర్తుకొచ్చి ఒళ్ళంతా తడిమేసుకొని వెతుక్కుంటున్నాడు కం. బా.

"ఏటి బాబు, అట్టా ఎతుక్కుంటున్నారు! ఏ పురుగైనా సొక్కాలోకి దూరిందేంటి!" అంటూ చొక్కాలోకి చెయ్యెట్టి తనూ వెతక సాగాడు బం. మే. దాంతో ఈ లోకంలో పడ్డాడు కం. బా.

"సొక్కాలో లేదు ఎటో పోయుంటది బాబు. మీరో అడుగు కొలాలకాడ కొచ్చి కొల్తలేసేయండి. ఈ సందాకే బట్వాడ గంద!" మళ్ళీ తన పాయింటుకొచ్చేసాడు బం. మే.

"సందాకే డబ్బు చేతికిస్తే తప్పుతాగి ఒకడి పెళ్ళాం మీద మరొకడు చెయ్యేసి రాత్రంతా కొట్టుకు చస్తారు. అందుకే రేపిస్తాను" ఖచ్చితంగా చెప్పేసాడు కం. బా.

"అయ్యబాబు! ఎంత మాటన్నారు ఎంత తాగినా అలా సెయ్యం బాబు. అలా సేత్తే మా ఆడోళ్ళూరుకోరండి. మాలో తడికసాటు యవ్వారం జరిగితే పంచాయితీ పెద్దలు తప్పేసి వందల మీద జరిమానాలేత్తారండి. ఆ పాలు కట్టాలంటే యీ జనమే సాలదండి. బాబుగారు యింకో యిసయం అసలు మడిసి అడ్డై పుట్టకోడదండి. పుట్టినా ఉప్పరికులంలో సత్తే పుట్టకూడదు.

ఓ మూల కాపరం సక్కపెట్టుకుంటూ మరోమూల పొద్దత్తమానం రెక్కలుముక్కలు సేసుకొని తట్టలు మోత్తారండి మా ఆడోళ్ళు. నెలలు నిండి ఇంకా సేపటికి పెసవిత్తుందన్న ఆడది ఆ సెణం దాకా తట్టమోత్తది బాబు. అందుకే నెత్తిమీద గుడ్డసుట్ట తీసి సూత్తే మా ఆడోళ్ళకు ఎంత్రుకలుండవండి. బాబు గోరూ పనికోసం వొళ్ళుంచుతారే కాని సత్తే వొళ్ళప్పగించరండి."

క్షణంలో అక్కడ ఆడాళ్ళందరూ బోడి గుళ్ళేసుకుని కనపడ్డారు అతని మనసుకు. కంగారుపడి కళ్ళు నులుపుకు మళ్ళీ చూసాడు. గుడ్డ చుట్టల వెనుక కొప్పు సింగారాలు మామూలుగానే కనబడ్డాయి. మనసు స్తిమితపడి— 'ఆ-మాచెప్పొచ్చాడు వెధవబడాయివీడునూ! పచ్చనోటు గాలిలో ఊపితే రెక్కలు కట్టుకు వాల్తారు. వీళ్ళ సంగతి నాకు తెలియదా' అనుకొని, మళ్ళీ సీరియస్‌గా బంటా కేసి దృష్టి సారించాడు అజమాయిషీగా.

మరో లారీ నిండింది. డ్రైవర్ బోనట్ ఎత్తాడు. మళ్ళీ కడివెడు నీళ్ళతో ఆ పడుచు పిల్ల ప్రత్యక్షమైంది. తక్షణం రంగంలోకి దూకడానికి నిశ్చయించుకొన్నాడు కం. బా.

"ఇదిగో మేస్త్రి. ఆ పిల్లని ఆ కుండనిలా పట్టమ్మను. చిరాకేస్తోంది, ముఖం కడు

# సుభాషితాలు

సత్యము సర్వోత్తమమైనది. అయితే సత్యమయ జీవనం అంత కంటే ఉత్కృష్టమైనది. — గురు నానక్

* * *

స్వయం కృషితో పైకి వచ్చిన వ్యక్తి దగ్గర "అదృష్టం" గురించి మాట్లాడలేము.

— ఇ. బి. వైట్

* * *

ప్రతీ కోరికా మనసులో కొంత భాగాన్ని తునకలు చేసి. నిలకడ కోల్పోయేటట్లు చేస్తుంది. - స్వామి రామతీర్థ

* * *

సహనం శక్తికంటే చాలా గొప్పది. క్షమించడంకంటే అందమైనది. —రస్కిన్

* * *

అలవాట్లను సకాలంలో అరికట్టకపోతే అవే అవసరాలుగా మారతాయి.

—సెయింట్ అగస్టీన్

* * *

మనం మాటల ద్వారా కన్న. జీవితం ద్వారా గొప్ప ప్రసంగం చేయగలం.

—గోల్డ్ స్మిత్

* * *

వివాహ ఆదర్శమనేది శారీరక రూపంలో కనిపించే ఆధ్యాత్మిక కలయిక. మానవీయ ప్రేమ దైవ ప్రేమకు లేదా విశ్వప్రేమకు సోపానం వంటిది. —మహాత్ముడు

సేకరణ : సమ్మెట వేంకటేశ్వర్లు

మహబూబాబాద్

* * *

తప్పులు ఒకే రకంగా ఉంటాయి కాని కొందరికి శిలువ. కొందరికి కిరీటం దొరుకుతుంది ప్రతిఫలంగా. —జూలినల్

* * *

శ్రమించని మేధావి-నీరులేని మేఘం.

—ఎమర్సన్

* * *

కళ్ళముందు ఉన్నది చూడడమే తెలివి కాదు. రాబోయేవి గ్రహించడం కూడా.

—టెరెన్స్

సేకరణ :

— కె. రామారావు, హైదరాబాదు

క్కావాలి" అంటూ చిరాకు నటించాడు.

బం మే. ఉప్పరి భాషలో ఓ కూత కూసాడు. మరుక్షణం ఆ కడవనందుకొని అంతవరకు కొలెంలో పారకొడుతున్న దున్నపోతు తనకేసి నడిచి వస్తోంది.

అది గమనించి నిజంగా చిరాకుపడి "దాన్ని తెమ్మంటే వీడెవడు తేడానికి" అని మేస్త్రిని కోప్పడ్డాడు.

"అదాడి సెల్లండి. దాన్ని కట్టపడనీ దండి. దాన్నో మంచయ్య సేతులో పెట్టటానికి దొక్క మాడ్చుకు డబ్బెనకేత్తదండి. అదంటే ఆడికి వల్లమాలిన పానం."

కుండ దింపి యికిలించింది దున్నపోతు. గోచీ దులుపుకుంటూ.

ఆ పిల్లవాడి స్థానే కొలెంలో పార కొడుతోంది.

"బడితెలాగున్నావు. ఆ పిల్లచేత పార కొట్టించడానికి సిగ్గులేదూ?" కొట్టేటంత కోప్పడ్డాడు కం॥బా॥.

"ఈ బంటా వోలు మొత్తంలో నా సెల్లిలా పారకొట్టే మొనగాడెవడో సూపెట్టండి. ఈ ఉప్పరి పారే కాదు- మెట్టపార. పొట్టి పార. గుబ్బెం ఏదిచ్చినా సరే నా సెల్లిలా తిరక్కొట్టు. దడినరకు. కుడపొడుపు. సమ్మటం. పూడ్చడం సేసి సూపెట్టమనండి. శాల్లంజి." అన్నాడు ఛాలెంజిగా ఆ బడిత.

"అయినా దానిసేత పనిసేయవీడండి యీడు. దాన్నో దేవతలా సూసుకొంటాను. ఆ మాటకొత్తే మా బంటా మొత్తం దాన్నో దేవతలా సూత్తామండి. అది స్నానం సేసి తడి జుట్టు యిరబోసుకొంటే సత్తెమ్మ తల్లి. నూకాలమ్మ తల్లి. గోదారి కాడున్న పోశెమ్మ తల్లి దాన్ని పూనేత్తారండి. యెల్లబోత పెడితేగాని దేవతలు శాంతించి పూనకం దిగదండి దాని జుట్టు ముడడదండి." విషయం పూసగుచ్చినట్టు చెప్పాడు బం॥మే॥

"యెల్లబోత అంటే ఏమిటి?" అనడిగాడు కం॥బా॥ అదేదో వింతగా తోచి.

"ఎర్రకూడు, పచ్చకూడు వొండి బలైడానికో పంది పిల్లని కొని బారికతన్ని (గ్రామదేవతల పూజారి) పిలిపించి, అతనికిత్తే ఆడు పూసేసి. దేవతను మా జోలికి రాకుండ సేత్తాడండి. అదన్నమాటండి యెల్లబోత అంటే"

"ఓరి వెర్రి నాయల్లారా! అలాంటి దానికి అలిసిపోయే పనులు చెప్పకూడదు. మనిష లసిపోతేనే పూనకాలొస్తాయి. అలాంటోళ్ళు హైక్లాసు పనులే చెయ్యాలి. బంటాలో చంటిపిల్లలకు కావలా వుండడం. దాహానికి నీళ్ళందివ్వడం. కొలాబు నేను కొలుస్తున్నప్పుడు టేపు పట్టుకోడం లాంటి పనులు."

"అలా సేత్తే దాని కూలికట్టి వొంతు లేసుకోడానికొప్పుకోరు మావోళ్ళు. ఒక్క మేస్త్రి కూలికే పాలి కడ్తారు." అన్నాడు ఆ పిల్ల అన్న.

"సరే. దాని కూలీకి రెట్టింపు నేనిస్తాను. నా మకాం కాడికి పంపించు. అక్కడ కాపలా వుండి నాకు నీళ్ళివ్వడం. కారేజి కడగడం లాంటి పనులు కడుపులో చల్ల కదలకండా చేస్తుంది." ఆ పిల్ల నుద్ధరించే వాడిలా అన్నాడు కం॥బా॥ తన అసలు టెక్నిక్ ఉపయోగిస్తూ.

"అది మీ మకాం కాడ కూకుంటే. నా పార కొట్టుకి తట్టెవరెత్తుతారు? నే కాళీగా కూకుండిపోనా? అప్పుడు నా కూలీ సెక్కద్ది కదా!"

"నీ కూలీ నే కట్టుకుంటాను. లారీలన్నింటికి దోర్లు తీయడం. ఇంజన్లలో నీళ్ళయకం లాంటివి నువ్వు చూసుకో. అంటే క్లీనరు పని అన్నమాట."

బుర్ర గోక్కోసాగాడా పిల్ల అన్న.

ఇందులో తిరకాసేమన్నా ఉన్నదేమోనని.

"ఏరా కొండిగా! ఇంకా ఏటా లోసిత్తున్నావ్. యీ సిట్టం బానే వుంది. అయిగోర్ని మా లష్మి సూసుకొంటుంది. లారీలను నువ్వు సూసుకో. యీ సిన్నయి గారెంతంటె పెద్ద కంటాక్టరుగోరి కంత" సిఫార్సు చేసాడు బం॥మే॥

'మహాలక్ష్మి ఆ పిల్ల పేరు? ఎంత చక్కని పేరు.' సంబరపడిపోయాడు పేరు తెలుసుకోకుండానే ఆ పిల్లంటే యిదిలోపడ్డ కం॥బా॥

"అయినా యీరికి నా సెల్లిమీదే ఎందుకింతిదీ?" సందేహిస్తున్నాడు కొండయ్య.

"ఇదిగో యీ పాతిక అడ్వాన్సు తీసికో. దాన్ని నా మకాం దగ్గరికి పంపించు. పనవ్వగానే వచ్చేస్తుంది. దాని గొడవ నాకొదిలేయి" అని నోట్లందించి "ఇందయీ చీటి తీసుకో. పకూ్కరి సారా కొటతని చూపించు నువ్వు తాగినంత సారా పోసాడు ఉట్టినేలే."

చీటి పుచ్చుకొని ఒక గెంతులో కొలెంలోకి దూసుకుపోయాడు కొండయ్య.

మనసు తేలికపడింది కం॥బా॥ కి. తన ఎరకి చేప తప్పక పడుతుందని గట్టి నమ్మకం ఎప్పుడూ వుంది.

మేస్త్రీ కేదో అనుమానం కలిగింది. "బాబుగోరూ కన్నెపిల్ల మీద రంకడితే యేల మీద తప్పేస్తారు మా పంచాయతీ పెద్దలు. అందుకే సెరవడానికి సెయ్యేసి నోడిన్న. నిలుపుగోతిలో పీకదాకా పూడ్చేత్తారు మా పంచు పిల్లలు. మీకే మాట

రాసుందా సూసుకోండి. అసలే మా లక్ష్మికి మా సెడ్డ పొగరు"

పొగరు మోతంటే మనసు మరీ ఊరింది కం॥బా॥కి. కోతి లాంటి మనసు చటుక్కున మకాం కేసి ఎగిరిపోయింది.

మహాలక్ష్మి సులువుగా నిలువుగొయ్యి తవ్వేస్తుంది. ఒంపులు తిరిగిన అవయవాల కదలికల సొంపులు తాపీగా చూస్తున్నాడు అతను. గొయ్యి పూర్తయింది. "సరే. పూడ్చెయ్" అంటూ తనే సరదాగా గోతిలోకి దూకాడు. పొగరుగా పారకొట్టి మట్టిని గోతిలోకి పోస్తోంది మాలక్ష్మి. నింపిన మట్టి మీదకెగుర్తూ అలా అలా పైకొచ్చేస్తున్నాడు అతను. మరుక్షణంలో పూడ్చిన గోతిమీద గోపాలకృష్ణునిలా పోజెట్టి వెలిసాడు. తెల్లబోయి చిన్నబుచ్చుకొంది మాలక్ష్మి. జాలిపడి. బుజ్జగించి మకాంలోకి నడిపించుకుపోయాడు అతను ముసిముసి నవ్వులు నవ్వుతూ.

ఆ నవ్వు చూసి "బాబుగోరు! నాకూ ఓ సీటీ ఇప్పించండి. పెందరాళ్ళే తొంగొని పొద్దుగాలే కొలతల కొస్తాను." అంటూ లేచాడు బం॥మే॥ ఇవ్వాళ బట్వాడా ఎలాగూ లేదని ఖరారు చేసుకొని.

పార. గునపం భుజాన్నేసుకొని ఎదురుగా నిలబడింది కత్తిలా మాలక్ష్మి.

కం॥బా॥ ముఖం చాటంతయ్యింది.

"పారగట్టా ఒగ్గేసి అయ్యగారి మకాం కాడుండి ఆరికి కావల్సింది సూసుకో. అల్లాతిప్ప సివర దుబ్బులు కాడుందే పాక. అదే యీరి మకాం" అన్నాడు బం॥మే॥ కం॥బా॥ చేతిలో చీటి లాక్కుంటూ.

"అట్టాంటి పనులు నాకు పేతకావు. నేసెయ్యలేను. సయ్యో గొయ్యో తీయమను సెణంలో సేసేత్తాను" అంది మాలక్ష్మి ఖచ్చితంగా.

"ఆ పనే చేద్దువుగాని సదు" అన్నాడు కం॥బా॥. ఇప్పటినుంచే వాదనెందుకని. తరువాత ఆ తిప్పలు ఎలాగూ పడొచ్చని.

"సరే. నెగండి. పనిసూసి సొమ్ముచ్చుకుని బేగి రమ్మన్నాడు మా యన్న"

కైపుగా లేచాడు కం॥బా॥.

* * *

తప్ప తాగిన మైకంలో తిప్పమీద పడున్న కొండయ్యని పులికోడి లేపింది.

అంతా అయోమయంగా వుంది. మత్తును చీల్చుకొని అతికష్టం మీద పరిస్థితిని అవగాహన చేసుకోడానికి ప్రయత్నిస్తున్నాడు.

అంతా గ్యాపకాని కొచ్చింది.

తల విదిపి తన గుడిసెకేసి నడిచాడు.

మాలక్ష్మి గుడిసెలో లేదు.

ఎక్కడుందో అర్థమైంది.

'అంటే అది మకాంకాడ అదితో తొంగుని కులుకుతోందన్నమాట.'

ఇంతవరకు మైకాన్నిచ్చిన కడుపులోని మంట బుర్రకెక్కి మాచిర్రెక్కిపోయాడు.

కొలాలు దాటి నీటంచుకు చేరాడు. తిప్ప చివర మకాంలో దాన్ని నరికి పోగెట్టడానికి.

నాలుగడుగు లేసేసరికి పార. గునపం కాళ్ళకడ్డుపడ్డాయి. అవి మాలక్ష్మి పనిముట్లు. పార రేకు మీద మొలసంచి వుంది. దాంట్లోంచి తొంగి చూస్తున్న నోట్లకట్ట కనబడింది

పిచ్చెక్కి గోదావరంతా కలయజూసాడు.

దూరంగా మాలక్ష్మి మొలలోతు నీళ్ళలో జలకాలాడుతోంది.

కిలకిల మంటూ సన్నని కూనిరాగాలు. తరంగాల చప్పుళ్ళతోబాటు లీలగా వినిపించాయి.

'పుషారెక్కిపోతోంది యీ గుడిసేటి లంజకు', అని మండిపడ్డాడు.

ఆహర్నిశలు దాని బంగారు భవిష్యత్తు కోసం తనుపడ్డ శ్రమ. కాయకష్టం. పోగేసిన డబ్బు ఎదురొచ్చి తన్ను వెక్కిరించినట్టయింది.

ఉడుకుమోత్తనంతో నిలువెల్లా కాలిపోతున్నాడు. మాలక్ష్మి స్నానం దావతు పిల్లఅలలు అతని కాలికి సోకి ఆవిరైపోతున్నాయి.

గునపం అందుకొన్నాడు తన చెల్లెల్ని పొడవటానికి.

బట్వాడా కోసం పెందరాళే లేచిన బంటా జనం చుట్టూ చేరారు.

సూర్యోదయం పూర్తిగా అయింది.

ప్రవాహాన్ని చీల్చుకొంటూ మాలక్ష్మి అన్నకేసి నడుస్తోంది.

మోకాలి నీటిలో ఆగి. గునపం ఎత్తి బిగుసుకుపోయిన అన్నకేసి చూసింది.

అన్న చుట్టూ జనం కనబడ్డారు. అన్న తనకేసి తీక్షణంగా చూస్తున్నాడు.

ఆగి ముడి విప్పి జుట్టు విరబోసి దులిపింది.

"అయ్యబాబోయ్! అమ్మోరు పూనింది మాలక్ష్మికి" అన్నారు చుట్టూ వున్న జనాభా.

మాలక్ష్మిలో అమ్మోరు కనబళ్ళేదు కొండయ్యకి-ఓ కామ పిశాచి కనబడింది.

మడమ నీటిలో కొచ్చి అన్నకేసి ఆశ్చర్యంగా చూసింది మాలక్ష్మి.

అన్న అదోలా చూస్తున్నాడు తనకేసి.

'ఏమైపోనాది మాయన్నకి' అనుకొంది హడావిడిగా కొప్పు ముడేసుకొని ఒడ్డును చేరుతూ.

కొప్పు ముడేసుకోడం చూసిన బంటా జనాభాకి మనసు తేలికపడింది- అమ్మోరు పూనకం కాదులే అని.

గట్టు చేరి పార. డబ్బుల సంచి తీసుకోడానికి వంగింది మాలక్ష్మి.

గునపం పట్టుకున్న కొండయ్య చేతులు బిగిసాయి.

గురిపెట్టడానికి గునపం ఆకాశంలోకి ఎత్తి వూపిరి బిగించాడు.

ఓ క్షణంలో ఆ గునపం మాలక్ష్మి శరీరాన్ని మట్టిలోకి దిగేయబోతుంది.

"ఓయ్! గండర్రా గండి. గోరం జరిగిపోనాది. కంట్రాక్టరుగోరి రామ్మూర్తిని ఎవరో పీకిదాకా పూడ్చేసినారు. పావుబతుకుల్లో వున్నాడు. తొరగా వచ్చి మట్టి తవ్వి అదివి బెటికి తీయండి." పరిగెత్తుకొస్తున్న డ్రైవర్ల కేకలు స్పష్టంగా వినబడాయి.

వాటిని ఇసుక తిప్పలన్నీ మారుమ్రోగించాయి.

